విశాలాంధ్ర

చరిత్రాత్మకమైన సోషలిస్టు యూనిటీ పార్టీ కాంగ్రెస్

సర్వతోముఖంగా సోషలిస్టు నిర్మాణానికై తూర్పు జర్మనీ పార్టీ నూతన కార్యక్రమం

జర్మనీ సోషలిస్టు యూనిటీ పార్టీ మహాసభ తమ పార్టీ కొత్త కార్యక్రమాన్ని, పార్టీ నిబంధనలనూ రూపొందించింది. ఇవి అంతర్జాతీయంగా చాల ప్రాముఖ్యమైనవి.

1958వ సంవత్సరంలో జరిగిన 5వ కాంగ్రెసు నుండి నేటివరకు సాగిన కార్యకలాపాలను సమీక్షిస్తూ కేంద్ర కమిటీ ప్రవేశపెట్టిన నివేదికనూ, జర్మనీ కార్మికవర్గ పుద్యమాన్ని సమీక్షించే తుండుకేర్పడిన పత్రాన్ని యీ మహాసభ ఆమోదించింది. వాల్టర్ ఉల్‌బ్రెక్ నాయకత్వాన ఈ చారిత్రక కమిషన్ ఏర్పడింది.

జర్మనీ ప్రజాస్వామిక రిపబ్లిక్‌లో సోషలిస్టు నిర్మాణదశను, సోషలిస్టుదశ నుండి కమ్యూనిజం దశకు పరివర్తన పొందేదశలో నిర్వహించాల్సిన మొత్తం కర్తవ్యాలను, యీ కార్యక్రమంలో పొందుపరచారు.

"జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్‌లో సోషలిస్టు వుత్పాదక వ్యవస్థ విజయం పొందటంలో ఆర్థిక, సాంఘిక సిద్ధాంత రంగాలన్నింటిలోనూ సోషలిస్టు నిర్మాణ దశకు పరివర్తన పొందాల్సిన సమయం వచ్చిందని యీ సుదీర్ఘ పత్రంలో పేర్కొన్నారు.

గత రెండు మాసాల్లోనూ లక్షలాది జర్మన్ శ్రామిక ప్రజానీకం యీ కార్యక్రమ పత్రంపై జరిపిన విపుల చర్చల ఫలితంగా అనేక సవరణలు ప్రతిపాదించబడినవి. వీటన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించుకుని 60 సవరణలను మాత్రం తుదిగా యీ పత్రంలో చేర్చడానికి మహాసభ ఆమోదించింది. జర్మనీ భవిష్యత్ రూపు రేఖలనుబట్టి చారిత్రాత్మక పత్రమిది కార్యక్రమం. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకునే క్రుశ్చేవ్ తమ వుపన్యాసం మధ్యలో విదేశ పత్రికలవారిని ఉద్దేశించి "పశ్చిమదేశాల మహాకయులారా, గుర్తుంచుకోండి. ఇదీ జర్మనీ అంటే. భవిష్యత్కాలపు జర్మనీ" అని అన్నారు. శ్రామికప్రజల భవిష్య జర్మనీని రూపొందించే యీ పత్రంలోని కొన్ని అంశాలను మాత్రమే ఇక్కడ ఉదహరిస్తున్నాం.

విప్లవం

"జర్మన్ పెట్టుబడిదారీవర్గం దేశాన్ని మరి నేమాత్రమూ పురోభివృద్ధి చెందించలేదనే విధి తేలిపోయింది. జర్మనీ ప్రజల జీవనంలో సోషలిస్టు యుగం ప్రారంభమైంది. సోషలిస్టు యూనిటీపార్టీ కార్మికోద్యమంలోని చీలికలను అధిగమించడమనే మహత్తర కర్తవ్యాన్ని పూర్తిచేసి, రిపబ్లిక్‌లో సోషలిస్టు ఉత్పత్తి సంబంధాలను సాధించింది.

భవిష్యత్తు

"జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్‌లోనే కాదు. జర్మనీదేశమంతటి భవిష్యత్తుసోషలిజంపైనే ఆధారపడి వుంది.

ఆర్థికరంగం

"సోషలిస్టు నిర్మాణదశలో జాతీయదాయమూ, తలసరి సగటు ఆదాయమూ క్రమాభివృద్ధిని సాధించుతోంది. ఆదాయాల్లోని వ్యత్యాసాలు క్రమంగా తగ్గిపోతాయి. రిపబ్లిక్ జాతీయదాయం 1968 లో నున్న 7700 కోట్ల మార్కుల నుండి 1970 నాటికి 10400 కోట్ల మార్కులకు చేరుకుంటుందని అంచనా.

సిద్ధాంతరంగం

నిలకడైన సోషలిస్టు సిద్ధాంతవ్యవస్థను నిర్మించడానికి పార్టీ, పిడివాద, రివిజనిస్టు పెడమార్గాలను రెండింటినీ సోషలిస్టు యూనిటీ పార్టీ యెదిరించుతుంది. బూర్జువా వర్గంతో సైద్ధాంతిక సహజీవనమనే పనుస్యే లేదు.

సహజీవనం

"వేర్వేరు వ్యవస్థలు గల దేశాలమధ్య శాంతియుత సహజీవనమనే లెనిన్ సూత్రీకరణను పార్టీ శిరసావహిస్తుంది. సహజీవనమనేది వర్గపోరాటానికి మరు రూపమేనని పార్టీ విశ్వాసం.

మన దేశంలో యీ సహజీవన సూత్రాన్ని పుభయ జర్మనీల సమాఖ్య ద్వారా, అందులో పశ్చిమ బెర్లిన్ స్వేచ్ఛా నగరాన్ని శ్వేతదండద్వారా పాలించవచ్చు.

సమగ్ర సోషలిస్టునిర్మాణదశలో ఆర్థిక రంగ మంతటిలోనూ అత్యున్నత సాంకేతిక ప్రమాణాలను, కార్మిక వుత్పాదక స్థాయిని సాధించడం పార్టీ తన కీలక కర్తవ్యంగా పెట్టుకుంటుంది.

ఉభయ జర్మనీలమధ్య సాధారణ సంబంధాలను నెలకొల్పేటందుకు యీ మహాసభ ఒక కార్యప్రణాళికను రూపొందించినదికూడా. ఈ లక్ష్యసాధనకోసం వాల్టర్ ఉల్‌బ్రిట్ పన్నెండుసూత్ర ప్రణాళిక పోకడాన్ని తన ప్రసంగంలో ప్రతిపాదించారు. జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్కు, ఫెడరల్ ప్రజాస్వామిక రిపబ్లిక్కు నిత్యసంబంధాలను నెలకొల్పుకోగలిగే రీతులకు దశలవారీగా యీత్రింది కార్యక్రమాన్ని అమలు జరపాలని ఆయన సూచించారు:

1. తమనాళ మధ్య జర్మన్ రాజ్యమున్నదనే విషయాన్ని గుర్తించి, దాని రాజకీయ, సాంఘిక వ్యవస్థను గౌరవించాలి. ఏ రూపంలోనూ బలప్రయోగం చేయరాదని ప్రకటించాలి.

2. జర్మన్ రాజ్య సరిహద్దులనుపాటించాలి. ఏ రూపంలోనూ ఈ హద్దులను మార్చాలనే ప్రయత్నాలు చేయరాదు. అదేవిధంగా ఇతర దేశాలతో జర్మనీ దేశ సరిహద్దులను నిర్ధారణచేసి వేయాలి.

3. అణ్వాయుధాలను సంపాదించడంగాని, వానిని అట్టిపెట్టుకోవడం గాని, ఉత్పత్తి ప్రయోగాలుగాని చేయరాదు. వాటిపై అధికారం కల్గియుండటంగాని పనికిరాదు.

4. ఉభయ జర్మనీలలోనూ సైనిక పద్ధతులను పరిమితం చేసుకుంటూ, నిరాయుధీకరణ సాధించాలి.

5. ఉభయ రాజ్యాల మధ్య పాస్‌పోర్టుల విషయంలో నిర్బంధాలు తొలగించాలి. దేశంలోనూ, ఇతరత్రాను ఉభయ జర్మనీలలోని ఏ ఒక్క ప్రాంత పౌరుల పట్ల వివక్ష చూపరాదు.

6. క్రీడా, వైజ్ఞానిక రంగాల్లో సత్సంబంధాల నేర్పరచుకోవడం, అంతర్జాతీయ మహాసభల్లో పాల్గొంటున్నప్పుడు ఒకరి పట్ల మరొకరు వివక్షతో వ్యవహరించకపోవడం, పశ్చిమ బెర్లిన్‌లోని నాటో యాంత్రిక శాస్త్రాలయాలలో ప్రజాస్వామిక రిపబ్లిక్ పౌరుల పట్ల చూపుతున్న వ్యతిరేక వైఖరిని విసర్జించడం.

7. ఉభయ జర్మన్ రాజ్యాల మధ్య వ్యాపారాన్ని పెంపొందించేందుకు ఒప్పందాలు జరుపుకోవడం.

ప్రత్యామ్నాయ సూచనలకు ఆహ్వానం

తాను ప్రతిపాదించిన ఈ సూత్రాలకు ప్రత్యామ్నాయంగా పశ్చిమ జర్మనీ వారేమైనా చేస్తే తాము సంతోషంగా ఆలోచిస్తామని ఉల్‌బ్రిట్ ప్రకటించారు.

సోషలిస్టు నిర్మాణదశకు అనువుగా మొత్తం పార్టీని సంసిద్ధపరచే నిబంధనావళిని కూడా పార్టీ మహాసభ ఆమోదించింది.

పార్టీ కొత్తనియమావళిలో సిద్ధాంత రంగంలో జరగాల్సిన కృషి ప్రత్యేకించి పేర్కొనబడింది. యూరపుఖండంలోని "సోషలిస్టు ప్రపంచ వ్యవస్థకు పశ్చిమ హద్దుల్లో సిద్ధాంత కార్యకలాపాల పట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలి. పెట్టుబడిదారీ అవశేషాలను, ఆ సిద్ధాంత ధోరణులను ప్రతిఘటించడంలో యేమరుపాటు కూడదని చెప్పారు. కేంద్రీకృత ప్రజాస్వామిక మూలాలకనుగుణంగా పార్టీ అంతరంగిక ప్రజాస్వామ్యాన్నీ, సభ్యుల విధులను, బాధ్యతలను గూడా ఈ పత్రంలో విపులంగా రూపొందించారు.

ఈ పార్టీకి 58 వేల ప్రాథమిక శాఖల క్రింద సంఘటితులైన 15 లక్షల సభ్యులు, 95 వేలమంది క్యాండిడేట్ సభ్యులు యీనాడున్నారు.

ఈ మహాసభకు యీ మొత్తం సభ్యత్వానికి ప్రాతినిధ్యం వహించే 1881 మంది ఓటింగ్ హక్కుగల ప్రతినిధులు మరో 500 మందికి పైగా వోటింగు హక్కులేని ప్రేక్షకులుగా హాజరయ్యారు. వీరికాక మరో 1700 మంది అతిథులుగా మహాసభను సందర్శించారు.

శ్రీ పి. కున్హానందన్ నాయర్

జర్మనీ కార్మికవర్గ సంక్షిప్త చరిత్ర

జర్మనీ కార్మికోద్యమాన్ని సమీక్షిస్తూ సిద్ధంచేయబడిన పత్రం వాస్తవంగా పారిశ్రామిక యుగంలో జర్మనీ జాతి చరిత్రేనని చెప్పవచ్చు. సోషల్ డెమొక్రటిక్ పార్టీ 1869వ సంవత్సరంలో అవతరించడం మొదలు ఫాసిజానికి వ్యతిరేకంగా శ్రామికవర్గం సాగించిన చిరోచిత ప్రతిఘటనవరకూ ఈ సంక్షిప్త చరిత్రలో పుదహరించారు. ఈ చరిత్ర పుటల్లో యెన్నో వీరోచిత కార్యాలు పేర్కొన్నారు. జర్మనీ కార్మిక వర్గం సాగించిన పోరాటాలలోనూ, వారు పొందిన జయాపజయాలలోనూ లెక్కలేనన్ని గుణపాఠాలను ప్రపంచ కమ్యూనిస్టు పుద్యమం స్వీకరించాల్సి వుంది.

మహాసభ వాల్టర్ ఉల్‌బ్రిట్‌ను ప్రథమ కార్యదర్శిగా కొత్త కార్యవర్గాన్ని యేకగ్రీవంగా ఎన్నికచేసింది.

మహాసభాంతంలో యెన్నో వుత్తేజపూరిత దృశ్యాలను ప్రతినిధులు ప్రేక్షకులు దర్శించారు.

నూతన కేంద్రకమిటీని ప్రతినిధులూ, అతిథులూ అంతా పెద్దపెట్టున కరతాళధ్వనులమధ్య పరిచయం చేసుకున్నారు. జర్మనీ శ్రామికవర్గ ప్రియతమ నాయకుడు ఉల్‌బ్రిట్టు క్రుశ్చేవ్ యెంతో ఆప్యాయంగా కౌగలించుకున్నారు.

కాంగ్రెస్ మహాసభ సమాప్తమవుతున్నపుడు క్రుశ్చేవ్, ఉల్‌బ్రిట్‌లకు కాంగ్రెస్ ప్రతినిధులంతా పెద్దపెట్టున హర్షధ్వానాలతో లేచి నిలబడి గౌరవిస్తున్నపుడు, చైనా ప్రతినిధి వూ సియు - చువాన్ మాత్రం ఒంటరిగా దులపలేకుండా, చేతులు జోడించుకొని తలవంచుకుని కూర్చున్నాడు. 70 దేశాలనుండి వచ్చిన అతిథులు తమ జర్మన్ కామ్రేడ్స్‌తో కరతాళాల్తో అంతర్జాతీయగీతం ఆలపిస్తుండగా, ఆయన కాయితాలుపట్టుకుని, మహాసభ హాలునుండి నిష్క్రమించారు.

బిడ్డకు స్నానం చేయించినతర్వాత

—ఫోటో: జోసెఫ్ నెమెత్.

జోసెఫ్ నెమెత్ హంగరీ ఫోటోగ్రాఫర్. దేశవిదేశాల్లో ఆయన అనేక అంతర్జాతీయ ఫోటో ప్రదర్శనల్లో బహుమతులు పొందారు. ఫొటోగ్రఫీపై నాల్గు గ్రంథాలు వ్రాశారు.

జీవనలహరి

సోమసుందర్

తొలగిపొండి, తొలగిపొండి!
మలలారా, శిలలారా!
పాషాణేశ్వరులారా, తొలగిపొండి!
జీవనోత్సవానంద తరంగకేళి జరిపింతును,
భావి విహాయస సుహాస దివ్యకాంతు లురలింతును,
తొలగిపొండి, తొలగిపొండి శిలలారా, శిలలారా!
చిరునవ్వులు ఎరుగని, బంగరుస్వప్నా లెరుగని, సు
స్నేహవీచు లెరుగని, సంపగి సురభిళ మెరుగని, ఓ
ఘనీభూత మూర్తులార, ధూర్తులార!
పాషాణేశ్వరులారా! తొలగిపొండి!
నదిని నేను – రజితకాంతి విరచించే
మదిని నేను – నృత్యతరంగాలి కేళి
విరబూసిన ఫేనమ్మును!
ప్రమోదాల గానమ్మును
వినీలాంబరాన మసలుకొనుచేరి అసలతో
పయోదాల చుంబించే తటిల్లతల మోహలతో
పర్జన్యాల్ పలికించే – రగిలించే – పగిలించే
వాక్రేయచ్ఛటలతో విహరించే హృదిని నేను
నా గమనము అమేయమ్ము, నా గానము ప్రగాఢమ్ము
నాధ్యానము అనావృతము, నామార్గము అకుంఠితము,
సుహాసముల హృదిని నేను, మోహరించు వ్యథను నేను
తొలగిపొండి — తొలగిపొండి!
ఈసరమైపోయిన, నిస్తేజమైన మసలిన, మీ
భుజస్కంధ శిఖరమ్ముల నెక్కి నిక్కి నవ్వుల చిరు
మువ్వల సవ్వడి సేయగ-తెల్లబోయి నిలచిన మీ
కొండకొసలు మెరపించుట కనలేదా? పడే పడే
లజ్జావృత మవలేదా? భయకంపిత చేతనమున
భావిని పొగిలించలేద? తొలగండి తొలగండి!
బలదర్పిత శిలజృంభిత శిలామయ స్వరూపమా!
శిథిలాన్విత స్వభావమా! విధురానల నిపన్నమా!
నా ఆనందోత్సవాలు కరగించును నీ బలమ్ము,
తరిగించును నీ దర్పము; తొలగిపొమ్ము – తొలగిపొమ్ము!
నా ఆటల నా పాటల నరికట్టుట నీ కగునే?
నా గానము నా ధ్యానము నడరించుట నీ కగునే?
నీ యత్నము నిజము వమ్ము-వెనువెంటనే తొలగిపొమ్ము
పాషాణ ప్రతిభ సమూలమ్ము నాదు మ్రోల జితము,
నీ శౌర్యపు సంభారము నా తేజము మ్రోలసృతము;
చూర్ణములై, ఘూర్ణములై నీరవమృత్పిండములై,
తొలిరూపము విసర్జించు! మలీమసము సర్వమగును!
నా ఆనందోత్సవాలు అనవరతము సాగునులే!
గర్వోద్ధతి శౌర్యధృతి నా పాటల వీగునులే!
అయినా తుదినిమేషమ్ము వినుమా నా హెచ్చరికను;
నీ ఆశా విహాయసము మొరయగ హాసము విరియును:
తరుణ మిదే తొలగిపొండి; తొలగండి తొలగండి!
మలలారా, శిలలారా, చెలరేగే శిలలారా!
ఘనీభూత హృదయులార, పాషాణేశ్వరులార!
స్వయం ప్రకాశ ప్రభాత తరుణోత్సవ జలోత్సవము;
మదీయ హృది నదీజలము; ప్రబలతరము నా వరమ్ము!

తూర్పుజర్మనీ కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు

అంతర్జాతీయ శ్రామికవర్గ ఉద్యమ అగ్రగామి రష్యా

లాటిన్ అమెరికా, తదితరదేశాల కమ్యూనిస్టుపార్టీల స్పష్టీకరణ

క్యూబా సంక్షోభంలో సోవియట్ ప్రభుత్వం తీసుకొన్న విధానాన్ని, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను సాధించేందుకు వారు తీసుకొన్న చర్యలను బలపరుస్తూ లాటిన్ అమెరికాకు చెందిన 17 కమ్యూనిస్టుపార్టీల (అర్జెంటీనా, బొలివియా, బ్రెజిల్, కొలంబియా, కోస్టారికా, చిలీ, ఈక్వెడార్, గౌతిమాలా, హైతి, హోండురాస్, నికరాగ్వా, పెరూ, పెరుగ్వే, పెరు, డొమినికన్ రిపబ్లిక్, ఎల్ సాల్వడోర్, ఉరుగ్వే)తరఫున చిలీ కమ్యూనిస్టు నాయకుడు ఆర్లాండో మిలియాస్ చేసిన ప్రకటన కార్మికోద్యమ చరిత్రలో చిరకాలంనిలిచి ఉంటుంది. లాటిన్ అమెరికా దేశాల కమ్యూనిస్టుపార్టీల నిష్టు మద్దతు తమకు ఉందని డంబాలు చెప్పకోనే పిడివాదులకు ఇది పెద్దదెబ్బ.

అదే విధంగా. ప్రపంచ శ్రామికవర్గ ఉద్యమానికి సోవియట్ యూనియన్ అగ్రగామియని ఐక్యతకొరకువాంఛించి తరం క్రమిస్తారని మంగోలియా, క్యూబా, అమెరికా, అల్బేరియా, అల్బేనియా, జపాను, ఇంకా అనేక పెట్టుబడిదారీ దేశాల కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీల ప్రతినిధివర్గ నాయకులు పునరుద్ఘాటించారు.

ఇప్పుడున్న ఉద్రేకం చల్లబడకుండా తగిన సన్నాహాలు లేనిదే వెంటనే అంతర్జాతీయ సమావేశం జరగాలన్న అభిప్రాయాన్ని ఈప్రతినిధి వర్గాలు తిరస్కరించాయి.

బహుశా ట్రాట్స్కీ, ఆయన 'శాశ్వత విప్లవ" సిద్ధాంతానికి వ్యతిరేకంగా లెనిన్ సాగించిన పోరాటం తరువాత, ప్రపంచ విప్లవకర్తలనుండి "పిడివాద ఒంటెత్తు పోకడల సిద్ధాంత వాదులు, శ్రామికవర్గ యుద్ధోన్మాదులు" ఇలా పూర్తిగా దూరమైపోవడం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఎప్పుడూ లేదు.

లెనిన్ పోరాటం తరువాత

ఈ మధ్య జరిగిన పరిణామాలు గురించి బాధపడే కమ్యూనిజంయొక్క స్నేహితుల నిరాశాదృక్పథాన్ని తొలగించడంలో జర్మనీ పార్టీ మహాసభ తోడ్పడగలదు. మార్క్సిజం - లెనినిజం ప్రాతిపదిక మీద కమ్యూనిస్టు, వర్కర్సు పార్టీల ఐక్యతకు సోవియట్ కమ్యూనిస్టులు దృఢసంకల్పంగా కట్టుబడి ఉండడం, అన్ని సమస్యలమీద సోవియట్ కమ్యూనిస్టు పార్టీ జర్మనీ సోషలిస్టు యూనిటీ పార్టీలమధ్య సంపూర్ణ ఐక్యత ఉందని క్రుశ్చేవ్ ప్రకటించడం, ఈ మహాసభ కార్యవిధానాన్ని సౌహార్దత పార్టీలు బలపరచడం, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అగ్రగామిగా ఐక్యతకై వారి ఉద్వేగపూరితమైన పిలుపు, సోషలిస్టు శక్తుల, జాతీయ విమోచన పురోగమనాన్ని నిరోధించేందుకు తోడ్పడే విధంగా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు వస్తాయని ఆశించిన సామ్రాజ్యవాదులకు వారి సిద్ధాంత వేత్త

(మిగతా 6వ పేజీలో)

చిత్రజగత్తు

కళలతో పేచీలు

—శ్రీ కొడవటిగంటి

ఇటీవల రష్యాలో మాస్కో, చిత్రకళాప్రదర్శనం జరిగింది. దానికి క్రుశ్చేవ్ మొదలుగాగల ప్రభుత్వ నాయకులూ, పార్టీ నాయకులూ వెళ్ళి, కళాప్రదర్శనంలోని చిత్తరువులు, శిల్పాలూ మొదలైన వాటిలోగల "క్షీణ బూర్జువా సంస్కృతి" యొక్క ఛాయలను గురించి, వాటిని నిశితంగా విమర్శించారు.

తదనంతరం 1962 డిసెంబరు 17 న ఆ నాయకులే సోవియట్ రచయితలనూ, కళాకారులనూ కలుసుకొని సమావేశం జరిపారు. ఆ సమావేశంలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘ కార్యదర్శి క్రుశ్చేవ్ ఒక ప్రసంగం చేశాడు. ఈ ప్రసంగం ప్రచురితమయింది.

సోవియట్ రష్యాలో కళాధోరణిలో వీస్తడిన అనేక హీన లక్షణాలు ఈ ప్రసంగంలో వివరించబడ్డాయి. చిత్రలేఖనంలో "ఫార్మలిజం", అబ్‌స్ట్రాక్ట్ నిజం" సంగీతంలో "కాకిగోల" ధోరణి, సినిమా చిత్రాలలో భావపుష్టి లోపించటమూ, లేబరోని "సారసులూ", క్లిష్ట శిల్ప సంప్రదాయమూ; కథారచనలలోనూ, కవిత్వంలోనూ కొత్తదనంకోసం పాకులాటా, భాషను భ్రష్టు చేయటమూ— అన్ని కళలలోనూ ఏదో ఒక విధమైన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, జీవితాన్ని

(మిగతా 6వ పేజీలో)

నూటపాతిక ఇళ్లైనా లేని కుగ్రామంలో త్వరలో కళాశాల

(విశాలాంధ్ర విలేకరి)

ఈ రోజుల్లో వింతలు విచిత్రాలు యుగం. అన్నీ ఆశ్చర్యంగానే అనిపిస్తున్నాయి. సుత్తి కొట్టకలా మానవులు అంతరిక్ష యానం చేస్తారని మనం నిన్న మొన్నటి దాకా అనుకున్నామా? లేక పాలెం గ్రామంలో కాలేజీ పెడతారని కొన్నామా?

అదేమిటంటున్నారా? ఆ, ఏమీలేదు మహబూబ్ నగర్ జిల్లా నాగర్‌కర్నూలు తాలూకాలో 'పాలెం' అనేచక్కగ్రామం వుంది. ఎంత చిన్న గ్రామమంటే నూటపాతిక గడప కూడా వుండదేమో! చిన్న చిరక, ముసలి ముతక అందర్నీ లెక్కచేస్తే 1600 మంది జనాభా వుండవచ్చు. అటువంటి కుగ్రామంలో ఒక కాలేజీ రేపు జూన్ నుంచి పని ప్రారంభించబోతోంది. 1600 జనాభా గ్రామమేమిటి? కాలేజీ ఏమిటి?

మీకు నమ్మకం కల్గడంలేదా? నిజమే మీలాగే నాకూ నమ్మకం కలగకపోతే ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయసంఘనాయకులు శ్రీ వి.పి. రాఘవాచారిగారు నాబోటి నమ్మకంలేని వాళ్ళను నలుగురినీ వెంటబెట్టుకు వెళ్ళి చూపించారు.

నిజమే. భవనం ప్లానులు చూపించారు. 80 వేల రూపాయలు వసూలయిన విషయం వినిపించారు; కాలేజీ భవనం ముందర భాగం బేస్‌మెంటు లెవెలు వరకూ లేచినట్లు మేముచూడ నేచూచాం. అన్నిటికన్నా ముఖ్యం యూనివర్శిటీ కమిషన్ వాళ్ళువచ్చి అన్నీ చూచి, సంతృప్తిపడి వెళ్ళిన విషయాన్ని చెప్పారు.

సమితి, పరిషత్తు అధ్యక్షులు ఈ కాలేజీకి కావల్సిన సహాయమంతా చేయటానికి నిర్ణయించుకొన్నామని ఖుద్దుక

(మిగతా 4వ పేజీలో)

WESTEND DOT PENS
NEW SWITCH SYSTEM
OR PUSH
Guaranteed Smooth Writing
SRICHAND & BROS.
CALCUTTA-1 • BOMBAY-2

లలిత హెయిర్ ఆయిల్
(ఔషధములతోకూడిన తలనూనె)
మంచి నిద్రవచ్చును. మెదడును,
కళ్ళను చల్లపరచును.
వెంట్రుకలను నలుపుచేసి జుట్టును
బిత్తుగా పెంచును. పేలను చంపును.
ధర: రు. 1-50
స్టాకిస్టులు:
మద్దులపల్లి సాంబమూర్తి ప్యాప్సీసోడ్సు
అరండల్‌పేట, మెయిన్‌రోడ్
గుంటూరు-2
విద్యానందభవనంవద్ద, కృష్ణమూర్తి,
అరండల్‌పేట, గుంటూరు-2
లలితా ప్రొడక్ట్సు, శ్రీ నిలయం - గుంటూరు-2

ఆరోగ్యాభివృద్ధికై తీసుకోవలసిన తక్షణ కర్తవ్యము

పనిలో మీరు అలసిపోవటం...పనిచేయటానికి తగినశక్తిని పొందలేక పోవటం లేక జబుబులతో బాధపడటం...లేక ఒకవేళ ఆహారంమీద ఇష్టంలేక పోవటం లేక మీరు తీసుకున్న ఆహారాన్ని సక్రమంగా జీర్ణంచేసుకోలేక పోవటం.

ఈపరిస్థితులలో మీరుగనుక రెండు చెంచాల మృతసంజీవనితో నాలుగు చెంచాల మహాద్రాక్షారిష్ట (8 సంవత్సరాల నాటిది) కలిపి సేవించిన యెడల మీ ఆరోగ్యం అతిత్వరితంగా అభివృద్ధి చెందును.

సాధనా ఔషధాలయ - ఢక్కా
36, సాధనా ఔషధాలయ రోడ్
సాధనాసగర్, కలకత్తా - 48

అధ్యక్ష: డా॥ జోగేశ్ చంద్రఘోష్
ఎమ్. ఎ. ఆయుర్వేదశాస్త్ర,
ఎస్. సి. యస్. (లండన్)
ఎమ్. సి. యస్ (అమెరికా) బాగల్పూర్
కాలేజీ మాజీ రసాయన శాస్త్రజ్ఞులు.

మృత సంజీవని
మహా ద్రాక్షారిష్ట
(8 సంవత్సరముల నాటిది)

కలకత్తాకేంద్రము: డా॥ సరేశ్ చంద్రఘోష్
ఎం. బి. బి. యస్.(కాలిఫోర్నియా) ఆయుర్వేదాచార్య.

సినిమా రంగం

ఫిబ్రవరి 6 న విడుదలయిన పద్మినీ పిక్చర్సువారి 'పెంపుడుకూతురు'లో దేవిక, హరనాథ్.

"తిరుపతమ్మ కథ"

గోకుల్ పిక్చర్సువారు "తిరుపతమ్మ కథ" అనే పౌరాణిక చిత్రాన్ని నిర్మించుతున్నారు. నీ లోగడ "నిర్దేశలు" చిత్రం నిర్మించియున్నారు. "తిరుపతమ్మ కథ" లో రామారావు, కృష్ణకుమారి నాయకా నాయికలుగా నటిస్తారు. ఎల్. నారాయణ దర్శకత్వం వహిస్తూ, నిర్మాత: డి. కృష్ణమూర్తి.

రాజ్యం పిక్చర్సువారి "విరాటపర్వం"

రాజ్యం పిక్చర్సువారు తలపెట్టిన కొత్త చిత్రం "విరాటపర్వం" షూటింగ్ ఫిబ్రవరి 6 న ప్రారంభమైంది. వాహినీ స్టూడియోలో ఈ ప్రారంభోత్సవాన్ని రత్నపిక్చర్స్ కు చెందిన శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు గారు జరిపారు.

మొదటి షూటింగ్ మంచి రసవత్తరంగా ప్రారంభమైంది. అమరావతిని పోలిన అట్టహాసం గారవార్థం జరిగినఇంద్ర సభ లోని ఊర్వశీ నృత్యంతో ఈ దృశ్యాన్ని చిత్రించారు. అర్జునుడుగా ఎన్.టి. రామారావు, ఊర్వశిగా పద్మినీ ప్రియదర్శిని, ఇంద్రుడుగా లొల్లా సూర్యనారాయణ అనే నూతన నటుడు నటిస్తున్నారు. ఇందులో యితర పాత్రలలో ధర్మరాజుగా మిక్కిలినేని, ద్రౌపదిగా సావిత్రి, కీచకుడుగా ఎస్. వి. రంగారావు, భీముడుగా ప్రసిద్ధ వ్యాయామ ఛాంపియన్ దండమూడి రాజగోపాలరావు, ఉత్తరకుమారుడుగా శోభన్ బాబు నటిస్తున్నారు. కమలాకర కామేశ్వరరావు దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. సంగీతం: ఎస్. దక్షిణామూర్తి, మాటలు, పాటలు: సముద్రాల రాఘవాచార్య.

ప్రారంభోత్సవానికి అశేష సంఖ్యలో ప్రముఖులు హాజరయ్యారు. భారీ తారాగణంతో తయారవుతున్న ఈ చిత్రానికి నిర్మాతలు శ్రీమతి లక్ష్మీరాజ్యం, శ్రీధరరావుగార్లు.

రాజ్యలక్ష్మివారి "గుడిగంటలు"

రాజ్యలక్ష్మి వారు "రక్త సంబంధం" తర్వాత "గుడిగంటలు" అనే చిత్రాన్ని తలపెట్టారు. "అలనాటిది" అనే విజయవంతమైన తమిళ చిత్రం దీనికి మూలం. దీనికిమాటలు శ్రీ వి. సుబ్రహ్మణ్యరావు దర్శకత్వం వహిస్తారు. "రక్త సంబంధం" బృందమే ఇందులో కూడా పనిచేస్తుందనట. ఇందులోకూడా నాయక పాత్రధారి రామారావే. సంభాషణలు: తుళ్ళూరి వెంకటరమణ.

వేలన్ క్రొత్త తెలుగు చిత్రం

తమిళ నిర్మాత శ్రీ ఎ. కె. వేలన్, చేత, రామారావులు, జానకి నాయకా నాయకులుగా ఒక క్రొత్త తెలుగు చిత్రాన్ని నిర్మించనున్నారు. శ్రీ పి. నీలకంఠ శ్రీ రామయ్య రచయితలు. శ్రీ వేలన్ స్వయంగా దర్శకత్వం వహిస్తున్నారు.

మహాబలిపురంపై డాక్యుమెంటరీ

భారత ప్రభుత్వపు ఫిలింస్ డివిజన్ తయారుచేసిన "మహాబలిపురం" అన్న డాక్యుమెంటరీ చిత్రాన్ని ఫిబ్రవరి 1 వ తేదీన దేశమంతటా విడుదల చేశారు.

"సప్త దేవాలయాలు" అని ప్రజలు పాహుమ్యంగా పిలిచే మహాబలిపుర కట్టడాల తీరులో వివరంగా చూపబడినాయి.

శిల్పనైపుణ్యాన్ని ప్రదర్శించే గృహాలు, జంతుశిల్పులకు తగు ఉదాహరణగా చూపబడే ఏనుగులు మొదలైన వాటిని మహాబలిపురంలో సమీపస్థితంలోవున్న ఆ పురాతన దేవాలయాల ప్రక్కన మనం చూడగలుతాము.

ఎస్. డి. నారంగ్స్ "షెహనాయ్"

బొంబాయి ఫిలిం పరిశ్రమలో 15 లోపాల షూటింగ్‌తో రమణీయమైన సినిమాను తీయటం చాల ఆశ్చర్యకరమైన విషయమే. దర్శక నిర్మాత యస్. డి. నారంగ్ మేటి తారాగణంతో 1962 డిసెంబరు 22 న మొదలుపెట్టి 1963 జనవరి నాటికి బ్రహ్మాండమైన కలర్ చిత్రం "షెహనాయ్" నిర్మించగలిగారు.

ఇందులో విశ్వజిత్, నిరూపరాయ్, రాజశ్రీ, సప్రూ, కిణ, ప్రఖ్యాత హాస్య నటుడు జానీ వాకర్, ప్రవీణ్ చౌదరి ప్రధాన భూమికలు ధరించారు.

ఈ చిత్రం గుల్‌షంద్ వాసిన నవల ఆధారంతో తీశారు. ఫొటోగ్రఫీ సుధీన్ మజుమ్‌దార్, ఆర్. డి. రాజ్‌కుమార్ సింగ్, పాటలు - శైలేంద్రశర్మ, సంగీతం: అవార్డు విజేత రవి.

బర్మా, తాయ్‌లాండ్, హాంకాంగ్, మరి యితర తూర్పు దేశాలలోని కొన్ని దృశ్యాలను చిత్రీకరించుటకు శీఘ్రగా త్వరలోఆయా దేశాలకు వెళ్లి వస్తున్నారు.

డబ్బింగ్ ఫిలిమ్‌కు కన్నడుల వ్యతిరేకత

మళయాళం నుండి డబ్ చేయబడిన "భక్త కుచేల" చిత్రాన్ని తూర్పుగోదావరి జిల్లా ప్రదర్శించుతుండగా, కొందరు అసమ్మతి ప్రదర్శనలు జరిపారు. దానిని తీసివేసి ఒక హిందీచిత్రాన్ని ప్రదర్శించవలసి వచ్చింది.

సింహళంలో ఫిలిమ్ డిస్ట్రిబ్యూషన్ ప్రభుత్వ అధీన సమస్య

ఫిలిమ్ డిస్ట్రిబ్యూషన్‌ను ప్రభుత్వం స్వాధీన పరచుకోవాలనీ, సింహళ సినిమా సొసైటీ తన వ్యతిరేకతను తెలియజేసింది. ఈ విషయమై ప్రభుత్వం నియమించిన కమిషన్ ఎదుట ఈ సొసైటీ ప్రతినిధులు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు.

లండన్‌లో ఫిబ్రవరి 21 న 'నైన్ అవర్స్ టు రామా'

ట్వంటీయత్ సెంచరీ ఫాక్స్‌వారు "నైన్ అవర్స్ టు రామా" అన్న చిత్రంతో గాంధీజీ జీవిత చరిత్ర దినం గురించి తీసిన చిత్రాన్ని లండన్‌లో ఫిబ్రవరి 21 న ప్రపంచంలోని విలేకరులందరికీ చూపించుతారు. ఈ చిత్రం భారత ప్రభుత్వం నిషేధించిన విషయం పాఠకులకు విదితమే.

'పెంపుడు కూతురు' (వెండితెర నవల)

శ్రీ వి. ఆర్. పంతులు గారు నిర్మించిన "పెంపుడు కూతురు" చిత్రం వెండితెర నవల 'విశాలాంధ్ర' కార్యాలయానికి చేరింది.

శ్రీ ఎన్. టి. రామారావు, హరనాథ్, కేలంగి, దేవిక, జానకి, రమణారెడ్డి, మున్నుగుపాటి ముఖ్యపాత్రలు నిర్వహించిన ఈ చిత్రకథను సందర్భానుసారముగా వ్యాఖ్యతో శ్రీ దశరథరామిరెడ్డి గారు సంకలనం చేశారు.

100 పుటలు గల ఈ పుస్తకం వెల రు. 0.75 పై. అడ్రసు: స్వతంత్ర పబ్లిషర్స్, గాంధీనగర్, విజయవాడ-3.

"శ్రీ చాప్ తాహా" ఫిల్మ్ లూటిస్వర్ ఆఫ్ కే" అనే కళ్యాణరాగచిత్రాన్ని రాజశ్రీ, జాయ్ ముఖర్జీలు నాయకీనాయకులుగా మిత్రా ప్రొడక్షన్స్‌వారు తీస్తున్నారు.

దేశరక్షణ నిధికి ఫిలిం కళాకారులచే రు. 10 లక్షలు

బొంబాయిలోని ఫిలిం పరిశ్రమకు చెందిన జాతీయ రక్షణ కమిటీ ఇంతవరకు 10 లక్షల రూపాయలు వసూలు చేసింది. ఇందులో కేంద్ర రక్షణ మంత్రికి 8½ లక్షలు, బొంబాయి ముఖ్యమంత్రికి 2½ లక్షలు చెక్కు ద్వారా అయిచ్చారు. బొంబాయిలో సినీతారల ఊరేగింపు ద్వారా లక్ష రూపాయలు వసూలు చేశారు. మెహబూబ్ ఖాన్ "పన్ ఆఫ్ ఇండియా" ప్రదర్శనద్వారా 86 వేల రూపాయలు వచ్చింది. ఢిల్లీలో 27 వ తేదీన బొంబాయి సినీకళాకారుల సహకారంతో ½ లక్షలు వసూలైంది. ఈ మొత్తాలన్నీ రక్షణనిధికి చేరాయి.

కళాకారుల వినోద కార్యక్రమం

ఉత్తర సరిహద్దులోని సైనికుల వినోదార్థం ఫిలిమ్ కళాకారులు అస్సాం వెళ్లారు. అక్కడికి వెళ్ళి వారిని ఉత్సాహపరచాలన్న ప్రధాని నెహ్రూ సూచనను ఫిలిమ్ పరిశ్రమ జాతీయ రక్షణ కమిటీ ఆమోదించింది.

తూర్పు విభాగంలో పనిచేస్తున్న సైనికులకు వినోదాన్ని సమకూర్చడానికి కళాకారులు జట్టు రెండు సరిహద్దుప్రాంతాలకు ఫిబ్రవరి 8 వ తేదీనుంచి బయలుదేరి వెళ్ళాయి.

అసామాంగ్ మహారాష్ట్ర, సురేందర్ కౌల్, కె. కుల్. అగ్నిహోత్రి ఇంటి ప్రఖ్యాత గాయకులు, పంజాబులో మంచి పేరులో వున్న కవి ఎస్. ఎస్. తుర్సి ఒక జట్టులో వున్నారు. పంజాబు రాష్ట్ర సాంస్కృతిక బృందానికి చెందిన 16 మంది కళాకారులు రెండవ బృందంలో వున్నారు. జగత్ సింగ్, జగ్గ, భూపేందర్ లాల్ కౌల్, రాజేందర్ రాజన్ కె. సి. గోస్వామి, ఆలీబక్స్, దన్ మహమ్ దాస్ వంటి ప్రఖ్యాతిగాంచిన కళాకారులు ఈ బృందంలో వున్నారు.

ఈ కళాకారులు రక్షణ శాఖ ఉపమంత్రి ప్రధానమంత్రి గృహంవద్ద కొద్ది సేపు పాటలు చేశారు. ఈ వినోదకార్యక్రమాన్ని యేర్పాటుచేసిన కేంద్ర పౌరసంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ, సైనికుల సంక్షేమార్థం కళాకారులు సేవచేస్తున్నందుకు వారిని ప్రశంసించారు.

ఫిబ్రవరి 17 న హైదరాబాద్‌లో ఫిలిం తారల ప్రదర్శనలు

ఫిబ్రవరి 17 వ తేదీన హైదరాబాద్ ఫతే మైదాన్‌లో సినీ నటీనటులు దిలీప్ కుమార్, రాజకపూర్, రాజేంద్ర కుమార్, నిమ్మి, సాధన మొదలైనవారు, సంగీత దర్శకుడు శ్రీ రామచంద్ర దర్శకత్వంతో పాటలుపాడతారు.

రాగిణి, రాణి నృత్యం చేస్తారు.

జానీవాకర్, ఆగా, మహమ్మద్, ముక్రి, అన్వార్ హుస్సేన్, మొదలైనవారు వినోద ప్రదర్శనలు చేస్తారు.

ఈ ప్రదర్శనల్లో కూడా ఫిలిమ్ జాతీయ రక్షణ కమిటీయే ఏర్పాటు చేసింది. విశ్వ పంజాబు కూడ ప్రదర్శనలిస్తారు.

బల్గేరియా చిత్రం "సన్ అండ్ ది షాడో" (వెలుగు నీడలు) కాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన దలనచిత్రోత్సవంలో, షెల్ మాంక్రెస్ బహుమతిని పొందింది. ఈ బహుమతి ఫిలిమ్ ప్రదర్శకుల సంఘం ఇస్తుంది.

బల్గేరియా ఫిలిమ్ డైరెక్టర్ రాంగెల్ వల్కనోవ్ దీనిని డైరక్టు చేశారు.

* * *

సోవియట్‌లో సాలీశా సినిమా మాసపత్రికవారి సంఖ్య 400 కోట్లు. సోవియట్ స్టూడియోలలో గత సంవత్సరం తీసిన కథా చిత్రాలు 100.

తాడేపల్లిగూడెంలో "రేలంగి చిత్రమందిర్" ప్రారంభోత్సవం

ప్రఖ్యాత సినిమా హాస్యనటులు శ్రీ రేలంగి వెంకట్రామయ్యగారిచే నిర్మించబడిన "రేలంగి చిత్రమందిర్"కు తాడేపల్లిగూడెం ఫిబ్రవరి 6న ప్రారంభోత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి జిల్లా కలెక్టరు శ్రీ నాయుడుగారు అధ్యక్షత వహించారు. ఇంకా అల్లూరి బాపిరాజు, నిర్మాత-దర్శకులు శ్రీ కె. వి. రెడ్డి, శ్రీ పి. పుల్లయ్య, నటీనటులు: శ్రీ ఎస్. వి. రంగారావు, శాంతారావు, కుమారి జమున గార్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

శ్రీ రేలంగి వెంకట్రామయ్యగారు అతిథులందరికీ అభినందనలు తెలియజేశారు. తమకు మహోన్నత స్థితికి తెచ్చిన శ్రీ కె. వి. రెడ్డి, పుల్లయ్యగార్లను నియామించారు.

ఈ సందర్భంగా శ్రీ రేలంగి ప్రసంగిస్తూ, ఇక్కడ ఒక కాలేజీనికూడ కట్టించాలని ప్రయత్నంలో ఉన్నామన్నారు. అందుకై అన్నివిధాల తన శక్తికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఈ సందర్భంగా రక్షణనిధికి కెక్కిరు ద్వారా రు వేలు, శ్రీ బాపినీడుగారి ద్వారా ఒక వేయి సమర్పించారు.

ఉత్సవంలో పాల్గొన్న అధికులు నుండి బ్యాలెట్ రూపంలో రక్షణనిధిని వసూలు చేశారు. సినీనటీనటులు ఒక్కొక్కరు 100 ల నోట్లను వేశారు. కెక్కిరు, శ్రీనాథుడు కూడ బ్యాలెట్ పెట్టెలో కొన్ని నోట్లను వేశారు.

జిల్లా కెక్కిరు పరిషత్ పనివారలకు బహుమతులు పంచారు.

తరవాత "శ్రీకృష్ణార్జున యుద్ధం" ఒక రీలును, చైనా దూర ప్రయాణం మన సైనికులు వీరోచితంగా ఎదుర్కొంటున్న న్యూస్ రీలును, ఒక సినిస్కోప్ ఇంగ్లీష్ చిత్రాన్ని అతిథులకు ప్రదర్శించారు. (వి. వి.)

ఫిబ్రవరి 9 వ తేదీన విడుదల అయిన జూపిటర్సువారి 'వాల్మీకి'లో రాజసులోచన, రామారావు.

'అనుబంధాలు'

కృష్ణమనూరి, జగ్గయ్య నాయి నాయకులుగా వాసవీ ఫిల్మ్సువారు నిర్మించనున్న 'అనుబంధాలు' మూర్తి ప్రారంభంలో విడుదల కావచునని ఇప్పటికి తెలుస్తున్నది. శ్రీ రామకృష్ణ (భరణి) దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సూర్యకాంతం, రమణారెడ్డి గుమ్మడి, పద్మనాభం, బదిలవాడ, రావుగోపాలరావు, సన్నా, నాగరత్నం, తుళ్లూరి, దేవి పద్మిని మున్నగువారుకూడా నటించారు. రచన: అల్లూరి విశ్వేశ్వరరావు; పాటలు: సముద్రాల, దాశరథి; కొసరాజు, నారాయణరెడ్డి, సంగీతం: శ్రీనివాస్; నృత్యం: వెంపటి, నిర్మాతలు కె. వెంకటేశ్వరరావు, కె. మూర్తుల్ దేవులు.

* * *

"మెహందీలగి మేరీహాథ్" లో నాయికా నాయకులుగా నటించిన నందా, కళకపూర్‌లతో నే, నిర్మాత హిరేన్ ఖేర్ "జబ్ జబ్ ఫూల్ ఖిలే"అనే మరో చిత్రం నిర్మిస్తున్నారు.

అనుపమా వారి "ఈడూ-జోడూ"లో జమున

ఒక సమీక్ష:

అఖిలభారత లలిత కళా ప్రదర్శనం

న్యూఢిల్లీ కేంద్ర అఖిలభారత లలితకళా ప్రదర్శనానికి జనవరి 31 వ తేదీన కేంద్ర లలితకళా అకాడమీ అధ్యక్షులు శ్రీ నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రదర్శనాన్ని హైదరాబాదు కళాసమితి తదితర ప్రదర్శనా సంఘాల సమష్టిగా సమన్వయంతో పాల్గొనాలని ప్రదర్శనా స్థలంలో కళానిలయం లో జరిపారు. అధ్యక్షత్వంతో ఇట్టి ప్రదర్శనం ఏర్పాటు చేసి దేశంలోని కళాకారుల నాణ్యతనుంచి వారి యోగ్యమైన కళాకృతులను ప్రదర్శించుచూ ప్రజలలో కళాజిజ్ఞాసను, కళాభిమానాన్ని కలుగజేయు మన్న సంస్థలను మిక్కిలి అభినందించవలసి యుంది.

ప్రదర్శనా యోగ్యమైన కళాఖండాలను, బహుమతుల కర్హములైన చిత్రరాజాలను ఎన్నుటకు మూడురోజులలోని సుప్రసిద్ధులగు ముగ్గురు కళాకారులతో యేర్పడిన ఎన్నికల సంఘంవారు ప్రదర్శనానికివచ్చిన 1367 మంది కళాకారుల 880 కళాకృతులనుండి, 967 గురు కళాకారుల 114 కళాఖండాలను ఎన్నికచేశారు. ఇందు ఉత్తమోత్తమ కళాఖండానికి కళాసమితి వారి బంగారుపతకం, యోగ్యతాపత్రాన్ని యిచ్చారు. దీనితో సహా ఎనిమిది కళాఖండాలు బహుమతి యోగ్యాలుగా ప్రకటించారు. ఎన్నికల సంఘంలో సర్వశ్రీ రాంకుమార్ (సుప్రసిద్ధ ఆధునిక భారతీయ చిత్రకారుడు) యస్. మహమూద్ అహమ్మద్ (ప్రభుత్వ లలిత కళల కళాశాల ఉపాధ్యక్షులు), జగదీశ్ మిత్తల్ (ప్రసిద్ధ చిత్రకారులు, కళావిమర్శకులు, కళాసంగ్రాహకులు) ఉన్నారు.

ప్రదర్శనంలో ఉత్తమోత్తమ చిత్రంగా ఎంచబడినది, కళాసమితి బంగారు పతకం, రు. 250 లు పొందిన కళాఖండం "మధ్యరాత్రి". ఇది ఆధునిక రీతిలో అతిస్వల్ప నీలి, తెలుపు వర్ణాలతో చిత్రింపబడింది. అమవసనినిశీథిత్రి కాంతిలో ప్రపంచమంతా గాఢనిద్రలో నున్న అంశాన్ని చిత్రకారుడు శ్రీ పి. హెచ్. సూర్యప్రకాశరావు అతి భావస్ఫూర్తితో ఉద్దీపింప చేశారు. సామాన్య చూపులకు దృష్టి అట్టే ఆకర్షించని ఈ తైల వర్ణ చిత్రమువు కళాసంస్కారం గల ప్రతి కళాప్రేమికుణ్ణి ఆనంద సంద్రంలో ముంచి తీరుతుంది. ఈ పద్ధతిలోనే చిత్రించిన విరి మరి రెండు చిత్రాలు "నిర్మాణము", "ప్రతిబింబములు", ఈ ప్రదర్శనంలో ఉంచారు.

"మసీదు దగ్గర" అనే చిత్రకృతి శ్రీజయంత్ పారిక్‌ది. ఇదికూడనవీనశైలి చిత్రం. ఇందు తెలుపువర్ణం, కొద్దినలుపు మరియు నీలి వర్ణాలతో చిత్రించబడింది. ఈ పద్ధతికొనియాడదగింది. ఇందులోకళాకారుడు సైరూప్యమునకే ప్రాధాన్యం ఇచ్చాడు. ఇది బహుమతి పొందిన చిత్రమువు. వీరి చిత్రాలు "ప్రాచీనమౌన" "తెగిన కంఠెన" "వృషభముతో" అనేవి ప్రదర్శింపబడ్డాయి.

శ్రీ టి. విశ్వనాథం అను చిత్రకారుని "శ్రష్ట్" అను చిత్రం పాశ్చాత్యరీతిలో చిత్రింపబడింది. కిలకను భుజస్కంధం పై వేసుకొని ప్రపంచ ప్రజలకు కరుణను ప్రసాదిస్తున్నాడా లేక జూర్తి క్రీస్తు అనునట్లుంది. ఇది బహుమతి పొందిన చిత్రం.

వైముక్తుని చిత్రకారులు గత సంవత్సరం బహుమతి పొందారు. ఈ సంవత్సరం కూడ మంచి కళాఖండాలు ప్రదర్శనానికి పంపి బహుమతుల నందుకున్నందులకు వీరినిమిక్కిలి అభినందించాలి.

ప్రముఖ చిత్రకారిణులు కుమారి ఊర్మిళా షా, శ్రీమతి పారిఖ్ రి పాఖత్, యువకుడు నవీనశైలిలోచిత్రించిన తమ చిత్రాలు ప్రదర్శనానికి పంపారు. కుమారి ఊర్మిళా షా గారి "ప్రజలు" అను చిత్రం, శ్రీమతి పారిఖ్ రి పాఖత్ గారి "దిక్రైయిస్" అను చిత్రాలు బహుమతులనుపొందాయి. "ప్రజలు" అను చిత్రమువు సమపు, కొద్ది పాటి గౌనవర్ణాలలో చిత్రించిన తైల వర్ణచిత్రం. "దిక్రైయిస్" అను చిత్రంలో శ్రీమతి పారిఖ్ రి పాఖత్ ఆధునిక కాలంలో కార్మికుల కరములు చేయుచేసి శ్రమను చేయుటకు కనుగొన్న కరములను, సమాజంలో శ్రామికులు బడింది. ఇది మారినరీతిలో మలచబడిన శిల్పం.

పై చిత్రాలు, శిల్పాలన్నీ పాశ్చాత్య ఆధునిక పద్ధతిరీత్యా రచనలు చేయబడ్డాయి. ఇవిగాక చాలా చిత్రాలు పాశ్చాత్య మన శైలిలో గీసినవే

ఆధునిక శైలి చిత్ర రచనల్లో చేసిన చిత్రాలు మరికొన్ని వున్నాయి. అందులో కొన్ని శ్రీ రెడ్డప్పనాయుని "శిథిల నగరం", శ్రీ యం. రాజాజీ "బృందావనంలో గోపికలు", శ్రీ పి. కృష్ణమూర్తి "మర్కటవ్యసనం", శ్రీ పై. బాలయ్య "ప్రతిబింబాలు", శ్రీ మహమ్మద్ అజీజ్ "ధ్యానం", శ్రీ యస్. పి. (?) "చిత్రం-పం. 8, శ్రీ ఎ. రహీం "పడవలు", శ్రీ జాతూ పారిఖ్ "బాతులు" ముఖ్యమైనవి. వీరిలో మిక్కిలి ప్రశంసాపాత్రం. శ్రీ బాబుమంతిరావు, శ్రీ పి. గౌరీశంకర్ గారల కృషి ప్రశంసార్హమై యున్నది.

ఇవిగాక ఈ ప్రదర్శనానికి వచ్చి తెచ్చిన కొన్ని చిత్ర రాజాలు కూడ ఉన్నాయి. మన దేశపు సుప్రసిద్ధ చిత్రకారులలో కొందరు తమ కళాఖండాలను పోటీకి గాక ప్రదర్శనార్థం మాత్రం పంపారు. వాటిలో పద్మశ్రీ కె. కె. హెబ్బార్ గారి "రంగస్థలం పై" అను కళాఖండం ఒకటి. ఇదితైలవర్ణ చిత్రం. ఇందు వర్ణకి తగ్గ నాట్య విన్యాస ప్రదర్శనపు ఒకానొక వృత్యంగనమలో ఉంది. ప్రక్కన వాయిద్యగాంధర్వులు కూడ లీనమైయున్నట్లు ప్రాచ్యపాశ్చాత్య పద్ధతి మేళవింపులైన జాతీయ స్వీయ భాణిలో వేసిన చిత్రరాజం. ఇందు పసుపు, ఎరుపు, తెలుపు వర్ణములనే ఉపయోగించి తమ కళాకౌశలమును చాటారు.

ప్రఖ్యాతాంధ్ర చిత్రకారులు, ఆంధ్రప్రదేశ్ లలితకళా ఎకాడమీ సభ్యులు సమకాలీన భారత చిత్రకారులలో చెప్పుకోదగిన మన చిత్రకారులలో కొందరైన శ్రీయుతులు పి. తిరుమలరెడ్డి, వి. మధుసూదనరావు, కె. రాజన్న, ఆ. పైడిరాజు గారల కళాకృతులీ ప్రదర్శనంలో అలంకరింపబడ్డాయి. శ్రీ రెడ్డి గారి రెండు చిత్రములు "వృషభము మరియు వనిత", "బాలిక మరియు చంద్రుడు" ప్రాచ్య పాశ్చాత్య శైలిలో చిత్రింపబడ్డాయి. వీరి కళాకౌశలము యివి తార్కాణాలు. శ్రీ వడ్లమాని వారి "తిరుపతినుండి" అనుచిత్రమువు భక్తులతిరుపతి వెంకటేశ్వరులకు తమ మొక్కుబడుల చెల్లించి తిరుకళ్యాణము చేసుకొనినటుల చిత్రించబడ్డది. ఇది వారు భక్తిపారవశ్యమున స్వీయశైలిలో చిత్రించిన చిత్రం. శ్రీ కె. రాజయ్య గారి చిత్ర రాజం "శాశ్వత ప్రేమ". ఇది గోపీకృష్ణులు బృందావనంలో నిండు పున్నమినాడు నడుమ మనస్సుతో యున్న శ్రీకృష్ణుడు. ఇందలి వర్ణసంవిధానం, రేఖావిన్యాసం, పాటవం అలంకరణములు భారతి శైలితోపాటు ఆధునికరీత్యా వీరి కళాకౌశల్యాన్ని చాటుచున్నది. శ్రీ ఆ. పైడిరాజుగారి "ప్రయాణికుడు" ఈ కళాకుసుమంలో ప్రయాణికుడు భుజముపైన వాని ముద్దులబిడ్డను ఎత్తుకొని పయనించుచున్నట్లు చిత్రించినారు. పాంథుల్ని, స్వకీయ శల్యపటిమతో పాంథం గాచిత్రించి తన కళాకౌశల్యాన్ని ప్రకటించుకొన్నారు పైడిరాజు.

శ్రీ బదరీ నారాయణ గారిది జానపద శైలిలో రెండు చిత్రములు "పార్వతి," "ప్రేమికులు (ప్రకృతిలో)" అనునవి, శ్రీ వాసుదేవ కపటల్ గారి చిత్రం "తోటి వారితో ఆట", శ్రీ భగవాన్ కపూర్ గారి "పాలమ్మి మరియు కూతురు", 'వ్యక్తిగతోప్పదనము' అనుచిత్రద్వయములు; శ్రీ యం. యస్. జోషి గారి ప్రకృతి దృశ్యములు రెండు ప్రదర్శింపబడినవి.

నిర్ణయించిన తేదీ తరువాత వచ్చిన మరికొందరి కళాకారుల చిత్రాలు ఈ ప్రదర్శనంలో ఉంచారు. వీటిలో శ్రీ సయ్యద్ బిన్ మహమ్మద్ గారి "శాంతం-దివ్య సర్వం" మరియు "ఊహాభావం" చిత్రాలున్నాయి. వైదాదుర్గాకృష్ణుని దృష్టిలో పెట్టుకొని వేసిన చిత్రమిది. ఇందు జంట పావురాలు, దారులో నున్న గోడనుండి దివ్యసర్వం వచ్చుచు శిథిత ద్వయంపై పాలుకలు చామున్నది. ఇందలి భావం, రంగులపొందిక మిక్కిలి ప్రశంసనీయాలు. కళాకారుడు జాతికి కలుగుచున్న విపత్తును తన కుంచెతో ప్రదర్శించిన చిత్రమువు యిది

శ్రీ గులాంరసూల్ సంతోష్ కాశ్మీరీ వారి "కాశ్మీరంలో" అనే చిత్రం కనులపండువగా ఉంది. ఇందు పాశ్చాత్య పద్ధతిన చిత్రితమైన కాశ్మీర ప్రకృతి చక్కని భావగర్భితంగా వ్యక్తీకరించబడింది. వీరి కృషి యెంతయో కొనియాడదగింది.

కొన్ని దశాబ్దాలుగా మన దేశంలోని కళాకారులు పాశ్చాత్య పద్ధతి అనుకరణలు, స్వేచ్ఛానుసరణములు ప్రయోగములు చేస్తూనే ఉన్నారు. కళలలో ప్రగతిప్రధాన పాలిపోతూనే యున్నారు. ఈ ప్రగతి ప్రవాహధ్యేయం కళాతల్లి పాన్ని ధ్యాంచేరడమే కాని ఉబుసుపోక, రంగులలో రంగవల్లెలు వేయటం కాదు. పాశ్చాత్య కళా ప్రక్రియలు బాగుగా అవగాహన చేసుకొని, అందలి మేలిమిని స్వీయపద్ధతితో భారతీయతకు లోటు రాకుండా తమ తమ కళాధారను పొందుపరచడం ప్రతిభారతీయ కళాకారుని ముఖ్యవిధ్యుక్తధర్మం.

చిత్ర జగత్తు

(3వ పేజీ తరువాయి)

దుయ్యబట్టే మన స్వత్వం.

ఈ అవాంఛనీయమైన ధోరణులు విస్పష్టంగా కానపుటికీ విజృంభణస్థితిలో ఉన్నట్లు పైప్రపంచం సృష్టం చేస్తున్నది. వీటినిగురించి కళాభిమానులు ఆందోళన పడటానికి అనేక కారణాలుంటాయి. ఇవి సోవియట్ జీవితాన్ని ప్రతిబింబించవు; ఇతర దేశాలవారు సోవియట్ జీవితం గురించి దుష్ప్రచారాలు సాగించటానికి ఈ కళలను ఉపయోగించుకుంటాయి. ఉపయోగించుకుంటూనే ఉన్నారు. వీటిద్వారా ముద్రమైన ఆలోచనలూ, అభినివేశాలూ జనంలో ప్రచారమవుతాయి.

ఈ ధోరణులు ఎందుకు ఏర్పడుతున్నాయి? ఈ ప్రశ్నకు ఈల్యిచవ్ చెప్పిన సమాధానం సరియైనదిగా నాకు అంతగా తృప్తి కలిగించలేదని చెప్పాలి. ఇవి యాదృచ్ఛికంగా ఏర్పడిన ధోరణులు కావనీ, కొందరు కామ్రేడ్‌లు బూర్జువా ఆదర్శాలకు విరుద్ధంగా పాగా పోరాటాన్ని తీవ్రంగా అవగాహన చేసుకుని, కమ్యూనిస్టు ఆదర్శాలకూ వారికి గామరస్యం సాధ్యమని అపోహపడుతున్నారనీ అనిపిస్తుంటాడు. ఈ అపోహపడేది విమర్శకులు; కళలలో అన్ని ధోరణులనూ సహనంతో కూడాలనేవారు).

కళలలో విచిత్రమైన ధోరణులు మానవజాతి జరుగకపోతే ఎవరో నా పని పట్టుకుని తెచ్చిపెట్టాలి. అప్పుడది కళలపట్ల అత్యాచారమూ, రాజకీయంగా దోహమూ అవుతుంది. కాని, కళా కారుడు ఎట్టి దురుద్దేశము లేకుండానే, సదుద్దేశంతోనే తన తూరు ధోరణిలో దవద్యువనీ, కిందటి యుద్ధంలో తన శక్తిని ధారపోసినవాడై ఉండవచ్చునని ఈల్యిచవ్ అంటున్నాడు.

అలా తప్పుతోవ పట్టిన కళాకారులను ఎవరో ఒకరు నిగ్రహించాలి. ఆ నిగ్రహించేది ఎవరు? అది కమ్యూనిస్టుపార్టీ వల్లనే కావాలని ఈల్యిచవ్ ఉద్దేశంగా కనబడుతుంది.

నలదై అయితే కళ నుంచీ "దోపిడి" విధానాన్ని ఎరగకుండా జీవించే సోవియట్ ప్రజలు తమ కళలలో విచిత్రమైన కర ధోరణులను ఎందుకు అరికట్టలేరు. ఈ కళలు ప్రజలను ఆకర్షించటంలేదనీ, ప్రజలకు పనికిరాని కళలవల్ల ప్రయోజనం ఏమిటనీ, ప్రజాసామాన్యంయొక్క నిష్కర్షాభిప్రాయంకన్న కొద్దిమంది "విమర్శకుల" అభిప్రాయం ఘనమని ఎలా అనుకోవటమనీ ఆయనఅడుగుతున్నాడు. నాకు కళలకే సంబంధమేమంటే, కొద్దిమంది కళాభిమానులు, విమర్శకులు ఊతం ఇచ్చి ప్రజలను పనికిరాని కళాతంతులు నేర్పుతారనీ అంటాడు. ఇలా అపోహపడేది విమర్శకులు; కళలలో అన్ని ధోరణులనూ సహనంతో కూడాలనేవారు).

కళలలో విచిత్రమైన ధోరణులు మానవజాతి జరుగకపోతే ఎవరో నా పని పట్టుకుని తెచ్చిపెట్టాలి. అప్పుడది కళలపట్ల అత్యాచారమూ, రాజకీయంగా దోహమూ అవుతుంది. కాని, కళా కారుడు ఎట్టి దురుద్దేశము లేకుండానే, సదుద్దేశంతోనే తన తూరు ధోరణిలో దవద్యువనీ, కిందటి యుద్ధంలో తన శక్తిని ధారపోసినవాడై ఉండవచ్చునని ఈల్యిచవ్ అంటున్నాడు.

అలా తప్పుతోవ పట్టిన కళాకారులను ఎవరో ఒకరు నిగ్రహించాలి. ఆ నిగ్రహించేది ఎవరు? అది కమ్యూనిస్టుపార్టీ వల్లనే కావాలని ఈల్యిచవ్ ఉద్దేశంగా కనబడుతుంది.

నలదై అయితే కళ నుంచీ "దోపిడి" విధానాన్ని ఎరగకుండా జీవించే సోవియట్ ప్రజలు తమ కళలలో విచిత్రమైన కర ధోరణులను ఎందుకు అరికట్టలేరు. ఈ కళలు ప్రజలను ఆకర్షించటంలేదనీ, ప్రజలకు పనికిరాని కళలవల్ల ప్రయోజనం ఏమిటనీ, ప్రజాసామాన్యంయొక్క నిష్కర్షాభిప్రాయంకన్న కొద్దిమంది "విమర్శకుల" అభిప్రాయం ఘనమని ఎలా అనుకోవటమనీ ఆయనఅడుగుతున్నాడు. నాకు కళలకే సంబంధమేమంటే, కొద్దిమంది కళాభిమానులు, విమర్శకులు ఊతం ఇచ్చి ప్రజలను పనికిరాని కళాతంతులు నేర్పుతారనీ అంటాడు. ఇలా అపోహపడేది విమర్శకులు;